**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P. VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 22-08-2025 | సంపుటి : 11 | సంచిక : 197 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఏపీ కేబినెట్ భేటీ.. చర్చించిన అంశాలివే

అమరావతి, ఆగస్టు 21: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ( అధ్యక్షతన ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలు, మంత్రివర్గం ఆమోదం తెలిపిన అంశాల గురించి మంత్రి కొలుసు పార్థ సారథి మీడియాకు వెల్లడించారు. 33 అంశాలకు సంబంధించి క్యాబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపినట్లు తెలిపారు మంత్రి కొలుసు పార్థ సారథి.

ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం.

స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా దేశంలోనే మొదటి సారి ఈ పాలసీకి ఆమోదం.

చెత్తను రీసైకిల్ చేసి దీని ద్వారా ఆదాయం పొందడం అనేది ప్రభుత్వ లక్ష్యం.

పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదం.

టూరిజం వల్ల ఉపాధి అవకాశంతో పాటు ఆదాయం చేకూరుతుంది.

టూరిజం ప్రాజెక్టులు డెవలప్‌మెంట్ చేయాలనుకుంటే ఇన్సెంటివ్‌లు ల్యాండ్ అలాట్‌మెంట్‌కు అంగీకరించాం.

పెద్ద ప్రాజెక్టులు అయితే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయాలి.. జాప్యాన్ని నివారించాలి.

భూమి కేటాయించిన మూడు నెలల్లోనే ప్రాజెక్టును ప్రారంభించాలనే నిబంధనలు ఉన్నాయి.



అసాధారణ డిలే ఉంటే అవసరం అయితే ప్రభుత్వం వాటిని రద్దు చేయొచ్చు.

అధికారిక భాష కమిషన్ పేరు మార్పునకు కేబినెట్ ఆమోదం - 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు ఆమోదం.

దివిసీమ ఉప్పెన సమయంలో పునరావాసం కల్పించడంలో అత్యంత కీలక పాత్ర కృష్ణారావు పోషించారు.

అధికార భాషా సంఘం ఏర్పాటుకు ఆయన కీలక పాత్ర పోషించారు.

సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం.

భూ మార్పిడి జరిగిన చోట వచ్చిన డెవలప్‌మెంట్‌లో ఫీజును అక్కడే వినియోగించాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

గుంటూరులోని టీడీపీ ఆఫీస్‌కు ఎకరానికి రూ. 1000 చొప్పున అద్దెకు ముందుగా 33 ఏళ్లకు కాగా 99 సంవత్సరాలకు పొడిగించేందుకు ఆమోదం.

ఎల్ వన్ బిడ్డర్‌లకు 43, 44 ప్యాకెజీలు అప్పగింతకు కేబినెట్‌లో ఆమోదం, దీని వల్ల అమరావతి ప్రాంతానికి ఉపయుక్తంగా ఉంటుంది.

రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కోసం పరిపాలనా అనుమతులకు ఆమోదం.

సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం.

విట్, ఎస్ఆర్ఎంలకు 100 ఎకరాలు చొప్పున రెండు యూనివర్సిటీల ఎక్స్‌టెన్షన్ కోసం ఇవ్వాలని నిర్ణయం.

వీరికి ఎకరా రూ. 2 కోట్లు చొప్పున ఇవ్వాలని నిర్ణయం.

గ్రామ వార్డు సచివాలయాల శాఖలో నామకరణాల మార్పు, వారి డిసిగ్నేషన్ మార్పునకు కేబినెట్‌లో ఆమోదం.

గత జగన్ ప్రభుత్వం 10, 11 తో ఏర్పాటు చేశారు. అయితే స్ట్రక్చర్ లోపభూయిష్టంగా ఉండటంతో ఆశించిన ఫలితం లేదు.

కూటమి ప్రభుత్వం త్రీ స్టైర్ స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం.

2,778 మందిని డిప్యూటేషన్ లేదా అపాయింట్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం.

గత వైసీపీ ప్రభుత్వం క్వాలిటీ లేని లిక్కర్‌ను ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్వాలిటీ లిక్కర్ నిర్ణయానికి ఆమోదం.

అత్యంత తక్కువ ధరను లిక్కర్‌కు నిర్ణయించడం.. నాలుగు రాష్ట్రాల యావరేజ్ చూసి ధరలు పెట్టేందుకు మంత్రి మండలిలో నిర్ణయం.

మ్యాన్యువల్ స్కావేంజర్స్ నియామకాన్ని నిషేధించి వారికి పునరావాసం కల్పించేందుకు నిర్ణయం.ఏపీ బెగ్గింగ్ నిషేధ చట్టంలో సవరణ చేయడానికి నిర్ణయం.చిత్తూరులోని 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అదనంగా 56 పోస్టులతో అప్‌గ్రేడ్‌కు మంత్రిమండలి ఆమోదం.ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్లేయర్ సాకేత్ సాయి మైనేనికి డిప్యూటీ కలెక్టర్ పోస్టు ఇచ్చేందుకు డ్రాఫ్ట్ బిల్లుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్.

చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్‌లో ఆమోదం.

నాలా చట్టాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం.

# ఏపీకి మరో భారీ ప్రాజెక్ట్




అమరావతి, ఆగస్టు21 : ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది.ఓడరేవుల్లో ఆధునిక టెర్మినల్స్ ఏర్పాటు, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# పీఎం మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ శాంతి చర్చలు.. ఫలించేనా..

భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మధ్య ఫోన్‌లో శాంతి చర్చలు జరిగాయి. ఈ ఇద్దరు నేతలు యుద్ధాలు కమ్ముకుంటున్న ఉక్రెయిన్, వెస్ట్ ఆసియా అంశాలపై ప్రత్యేకంగా చర్చించడం విశేషం. దీనిపై మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. నా స్నేహితుడు మాక్రాన్‌తో మంచి సంభాషణ జరిగింది. ఉక్రెయిన్, వెస్ట్ ఆసియాలో శాంతి స్థాపన కోసం తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నామని అన్నారు.ఈ సమావేశంలో మోదీ, మాక్రాన్ ప్రధానంగా రెండు అంశాలపై ఫోకస్ చేశారు. ఒకటి ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం, రెండోది, పశ్చిమ ఆసియాలో కొత్తగా తలెత్తిన ఉద్రిక్తతలు. ఈ పరిస్థితుల్లో శాంతిని తిరిగి నెలకొల్పడానికి దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులు ఎంతో కీలకమని ఇద్దరూ అంగీకరించారు. మేము శాంతియుత పరిష్కారాల కోసం కృషి చేస్తున్నామని మోదీ అన్నారు. అంటే, యుద్ధాలు కాదు, మాటలతోనే సమస్యలను పరిష్కరించాలనేది వీరి ఉద్దేశం.

**బలపడుతున్న భారత్-ఫ్రాన్స్ స్నేహం...** ఈ చర్చల్లో శాంతి చర్చలతో పాటు భారత్-ఫ్రాన్స్ మధ్య స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను మరింత బలోపేతం



చేయడంపై కూడా ఫోకస్ చేశారు. రక్షణ, అంతరిక్షం, ఇంధన మార్పిడి, గ్లోబల్ గవర్నెన్స్‌లో ఈ రెండు దేశాలు ఎప్పటి నుంచో కలిసి పనిచేస్తున్నాయి. ఈ సంబంధాన్ని మరింత విస్తరించాలని ఇద్దరూ నిర్ణయించారు. భారత్, ఫ్రాన్స్ రెండూ ఉ20, ఐక్యరాష్ట్ర సమితి (జఔ) వంటి అంతర్జాతీయ వేదికల్లో శాంతియుత పరిష్కారాలకు సపోర్ట్ చేశాయి. అందుకే, ఈ చర్చలు ఆసక్తికరంగా మారాయి.

# ఈ నెల 25 జగన్ రాజమండ్రి పర్యటన వాయిదా



రాజమండ్రి : ఈ నెల 25న రాజమండ్రిలో జరగాల్సిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడింది. వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండొచ్చని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ చెప్పారు. రాజమండ్రిలో ఇవాళ బొత్స మీడియాతో మాట్లాడారు. పనిలోపనిగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై బొత్స ఫైర్ అయ్యారు. 'రామనామ స్మరణలా ప్రతి విషయానికి వైసీపీ, జగన్మోహన్ రెడ్డి అంటున్నారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎందుకు అడ్డుకోవడం లేదు.. 16 సార్లు ఢిల్లీ వెళ్లి సీఎం చంద్రబాబు ఏం సాధించారు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు వైసీపీ పోరాటం చేయబోతుంది.' అని బొత్స చెప్పారు.30వ తేదీన వైజాగ్ జనసేన సమావేశంలో స్టీల్ ప్లాంట్ పై పవన్ కళ్యాణ్ ప్రకటన చేయాలని బొత్స డిమాండ్ చేశారు. 'కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో కూర్చుని ఏం చేస్తున్నాడు? ప్రధాని యోగ డే వల్ల విశాఖకు ఏమీ ఉపయోగం జరగలేదు. పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఏమయ్యింది? రేషన్ బియ్యం మాఫియా గత ఐదు సంవత్సరాలలో అరకొరగా జరిగితే ఇప్పుడు పదిరెట్లు పెరిగింది.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే


న్యూఢిల్లీ,ఆగస్ట్21: విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన



ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ

రాజమండ్రి, ఆగస్టు 21 : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసిపి విధానం అని బొత్స చెప్పుకొచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారని బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు అదే విధంగా ఎన్.డి.ఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తామని చెప్పారు. తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదన్న బొత్స.. అలాగైతే ఎన్.డీ.ఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందిన వారు కదా అని బొత్స ఎదురు ప్రశ్నించారు.



# కేంద్రం.. అడగడుగునా అడ్డంకులు

## అనుమతుల కోసం తప్పని ఎదురు చూపులు

హైదరాబాద్, ఆగస్టు 21, రాజకీయంగా పార్టీలు, ప్రభు త్వాలు వేరుగా ఉన్నా రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలి.కానీ ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి కొనసాగేది. రానురానూ రాష్ట్రాల్లో అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ వైఖరి మారుతున్నది. ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో భాగమైన ప్రాజెక్టులకు త్వరతగతిన అనుమతులు మంజూరు చేయడంలో కొర్రీ ల పేరిట జాప్యం చేస్తున్నది. అవసరానికి కాకుండా సందర్భానుసారం ఇచ్చే కార్యాచరణను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తోంది.రాష్ట్రాల పరిధిలోని ప్రాజెక్టులకు అనుమతుల ఇవ్వడంలో అడ్డంకులు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధు ల విడుదలలో నిర్లక్ష్యం చూపుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అభివృద్ధి చేయడం లోనూ రాజకీయ లబ్ధి కీలక పాత్ర పోషిస్తున్నది. అనుమతులు, నిధుల మంజూరు లోనూ కేంద్రం ఆచితూచి వ్యవహరిస్తున్నది. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీల అంశమే ప్రధాన భూమి క పోషిస్తున్నాయి. అయితే కేంద్రంలో, రాష్ట్రంలో వేర్వేరే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు మంజూరు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తలొంచక తప్పని నేపథ్యంలో ఆయా రాష్ట్రా లు దిక్కుతోచని స్థితిలో పడుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రజలు బీజేపీ కే ఓటు వేసి గెలిపించుకుంటే తమకు ప్రయోజనం అని భావించే పరిస్థితి తెస్తున్నారు. ఇది ఒక లా.. గజేంద్రుని మోక్షంలో మొసలికి చిక్కిన ఏనుగులా, 'నీవే తప్ప ఇతః పరంబెరుగ, మన్నింపందగున్ దీనునిన్' అని విష్ణువుని వేడుకొన్నట్లుగా, ప్రజలు చివరికి బీజేపీ వైపే చూసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.రాష్ట్రాల్లో అమలయ్యే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఉం టుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సంక్షేమ పథకాలకు కేంద్ర వాటా కింద నిధులు మం జూరు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కేంద్ర వాటాను రాష్ట్రాలకు అందించినప్పటికీ ప్రజల్లో కేంద్ర ప్రభుత్వానికి రావాల్సిన మైలే జ్ రావడం లేదు. అభివృద్ధి, సంక్షేమ పథకాలేవైనా పేరు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని కేంద్ర భావిస్తున్నది.దీంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు పేరు రాకుండా ప్రాజెక్టుల అనుమతులు, నిధుల మంజూరు విషయంలో జాప్యం చేసే ధోరణిని కేంద్రం అవలంభిస్తున్నది. ఈ క్రమంలో ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత పెరిగే అవకాశాన్ని కేంద్ర ప్రభు త్వం వినియోగించుకుంటుంది. దీంతోపాటు పెండింగ్‌లో పెట్టడం ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను నియంత్రణలోకి తెచ్చుకునే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నది.బీజేపీ పాలిత రాష్ట్రా లు, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల కేం ద్ర ప్రభుత్వం చూపుతున్న వైఖరే దీనికి నిదర్శనం. ఎన్డీఏ కూటమిలోని రాష్ట్రాలకు ఇబ్బ డిముబ్బడిగా నిధులు, ప్రాజెక్టులు మంజూ రు చేస్తున్న కేంద్రం, వేరే పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలపై మాత్రం దృష్టి సారించడం లేదు. దీంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపులో వెనుకబడుతున్నా యి. తద్వారా ప్రజల దృష్టిలో చేతకాని ప్రభుత్వంగా ముద్ర వేసుకోవాల్సి వస్తున్నది. వాస్తవానికి రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దీంతో సంక్షేమ పథకాలను కొనసాగించడం, ప్రజా అవసరాలను తీర్చడం రాష్ట్ర ప్రభుత్వాలకు కష్టతరంగా మారుతుంది. ఈ నేపథ్యం లో ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగే, రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేసే స్థాయికి పరిస్థితులు దిగజారిపోతున్నాయి.ఈ పరిస్థితిని కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ పూర్తి స్థాయిలో వాడుకోవాలని వ్యూహ రచన చేస్తున్నది. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడటానికి కేంద్రంలోని పార్టీ రాష్ట్రం లో అధికారంలో లేకపోవడమే కారణమని ప్రజలు గ్రహిస్తున్నారు. కేంద్రం నుంచి నిధు లు తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నా యని ఆయా రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం లోని పార్టీ రాష్ట్రంలోనూ అధికారంలో ఉంటే ఈ పరిస్థితి ఉండదనే ఆలోచ నకు వస్తున్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా మల్చుకుంటు న్నది.ఇదే అదనుగా భావించి ఆయా రాష్ట్రాల్లో పాగా వేయాలని చూస్తున్నది. ప్రస్తుతం తెలంగాణలో పరిస్థితి దీనికి అద్ధం పడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించినా కేంద్రం నుంచి సహకారం మాత్రం శూన్యం. సీఎం సహా మంత్రులు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిని సమస్యలపై విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వ అనుమతులు, నిధుల మంజూరు లేక రాష్ట్రంలోని అనేక ప్రాజక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రానికి మూడు సెమీ కండక్టర్ యూని ట్లు ఇవ్వాలని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల ఏపీ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో మాత్రం రూ. 4,594 కోట్లతో నాలుగు సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. వాస్తవానికి గత ఏడాది అక్టోబర్‌లో నిర్వహించిన వరల్డ్ టెలీకమ్యూనికేషన్స్ స్టాండర్డుజేషన్ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రానికి మూడు సెమీ కండక్టర్ యూనిట్లు ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. సెమీ కండక్టర్ రంగానికి తెలంగాణ అన్ని విధాలా అనుకూలంగా ఉన్నందున సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ కేంద్రాన్ని కోరుతూనే ఉన్నారు. కానీ కేంద్రం మాత్రం రాష్ట్రానికి ఒక్క యూనిట్ కూడా కేటాయించలేదని, రాష్ట్రంపై వివక్షతోనే కేంద్రం ఈ విధంగా చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఈ వానాకాలం సీజన్‌లో తెలంగాణకు 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయించిన కేంద్రం ఏప్రిల్, జూన్, జూలై నెలల్లో 32 శాతం కోత పెట్టింది.మేనెలలోఏకంగా 45 శాతం కోత పెట్టింది. యూరియా ఎక్కువ అవసరమ య్యే ఆగస్టులో 35 శాతం కోత విధించింది. ఏప్రిల్, జూలై మధ్య 2.10 లక్షల టన్నులు, ఆగస్టు 0.57 లక్షల టన్నులు కోత పెట్టారని, ఈ లోటును వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా కోసం ఏకంగా ఇంటిల్లిపాది షాపుల ముందు రోజంతా పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)ను కేంద్ర ప్రభుత్వం కావాలనే అడ్డుకుంటున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తుంది. హైద రాబాద్ చుట్టూ ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ వే గా 340 కిలోమీటర్ల పొడవుతో నిర్మించే ట్రిపుల్ ఆర్‌లో 161.5 కి.మీలతో ఉత్తర, 198 కి.మీలతో దక్షిణ భాగాలున్నాయి. గత సంవత్సరం డిసెంబర్‌లో ఉత్తర భాగానికి ఐదు ప్యాకేజీల కింద టెండర్లు పిలిచారు.

# నల్ల బంగారం...కాదు...యెల్లో బంగారం

## సింగరేణి మరో కొత్త అడుగు

హైదరాబాద్, ఆగస్టు 21, తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాల మేరకు, సింగరేణి సంస్థ ఖనిజ రంగంలో కీలక ముందడుగు వేసింది. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి గనుల అన్వేషణకు సంబంధించిన లైసెన్సును సింగరేణి సంస్థ విజయవంతంగా దక్కించుకుంది. గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ వేలంలో 37.75 శాతం రాయల్టీను కోట్ చేసిన సింగరేణి, ఎల్-1 బిడ్డర్‌గా నిలిచిందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. ఇది సింగరేణి సంస్థకు కీలక ఖనిజాల రంగంలో శుభారంభమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన దిశలో ఇతర రంగాల వైపు విస్తరించేందుకు ఇది మొదటి విజయం అని ఆయన చెప్పారు. వచ్చే ఐదేళ్లలో అన్వేషణ పూర్తిచేసే లక్ష్యంతో సింగరేణి ముందుకెళ్తుందన్నారు.దేవదుర్గ్ ప్రాంతంలోని బంగారం, రాగి ఖనిజాలు ఉన్న భూభాగంలో త్వరలోనే సింగరేణి సంస్థ అన్వేషణ కార్యకలాపాలు ప్రారంభించనుంది. అన్వేషణ అనంతరం, తుది నివేదికను కేంద్రానికి సమర్పిం చాల్సి ఉంటుంది. కేంద్రం ఆ తర్వాత గనులను మైనింగ్‌కు వేలంలో ఉంచుతుంది. మైనింగ్ హక్కులు దక్కించుకున్న సంస్థలు, 37.75 శాతం రాయల్టీని గని ఆపరేషన్ గడువు పూర్తయ్యే వరకు సింగరేణికి చెల్లించాలి. ఈ అన్వేషణకు సుమారుగా రూ.90 కోట్లు వ్యయం కాగా, అందులో రూ.20 కోట్లను కేంద్రం సబ్సిడీగా అందించనుంది.ఈ ఘనతపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. బొగ్గు రంగంలో 136 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి, ఇప్పుడు కీలక ఖనిజాల రంగ ంలోనూ ముందంజ వేస్తుండటం గర్వించ దగిన విషయం అని అన్నారు. భారతదేశం లో అగ్రగామిగా, భవిష్యత్తులో అంతర్జాతీయ



స్థాయిలో నిలవాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సిఎండీ బలరామ్ ఈ విజయాన్ని ఉద్యోగుల కృషికి ఫలితంగా పేర్కొంటూ వారికి అభినందనలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మార్చి 13న 13 ఖనిజ గనుల అన్వేషణ లైసెన్సుల కోసం వేలాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వ మేరకు సింగరేణి మూడు బ్లాక్లను ఎంచుకుని వాటిపై అధ్యయనం జరిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి వద్ద రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కర్ణాటక దేవదుర్గ్‌లో బంగారం, రాగిఈ మూడు గనుల కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో ఆన్లైన్ వేలం జరిగింది.

# అక్రమార్కులకు అండగా అధికారులు...

రంగారెడ్డి, ఆగస్టు 21, రాజు తలచుకుంటే కొదవేముందన్న చందంగా అధికారుల తీరువల్ల అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అధికారుల అండదండలతో యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో అక్రమ వెంచర్లు, అనుమతి లేని లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఓవైపు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే మండల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.ఏకంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం పంచాయతీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్ అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించడం బహిరంగ రహస్యమైంది. గతేడాది జిల్లా పంచాయతీ అధికారి అక్రమ నిర్మాణాలపై నివేదిక ఇచ్చినా, అధికారులు పట్టించుకోలేదు. తీరా ఒత్తడి రావడంతో తూతూ మంత్రంగా గోడలను కూల్చివేశారు.కానీ పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే పక్కన మరో వెంచర్లో 183 సర్వే నంబర్లలో గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి, పార్కు స్థలాలను నిర్వాహకులు కబ్జా చేసి రెండు, మూడు కోట్ల విలువైన ఆస్తులు హస్తగతం చేసుకున్నారుగిర్మాపూర్ గ్రామ పరిధిలో జాతీయ రహదారి పక్కనే అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన దాబాపై చర్యలు తీసుకోవాలని మండల అధికారులను జిల్లా అధికారులు ఆదేశించినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. వార్తాపత్రికల్లో కథనాలు రాసినా, కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, అధికారులు కేవలం నోటీసులు ఇవ్వడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. మండలంలో అక్రమార్కులకు పంచాయతీ, రెవెన్యూ అధికారులు అండగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇచ్చినప్పుడు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఆ తర్వాత వ్యవహారం 'సర్దుబాటు' దిశగా మాయమవుతుంది. అక్రమ నిర్మాణాలు గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అధికారుల అండదండలతోనే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ, అసైన్మెంట్ భూములు, పార్కులు, కమర్షియల్ నిర్మాణాలు అన్ని బహిరంగంగానే ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గత రెండు, మూడు సంవత్సరాలుగా కొండాపూర్ మండలంలో అక్రమ కట్టడాలు, నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్కు నివేదిక అందించాం. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే మునిదేవునిపల్లిలో వెంచర్ ప్రహరీ గోడ నిర్మాణంపై నోటీసులు జారీ చేశాం. ఈ విషయంలో కలెక్టర్కు సైతం నివేదిక అందించాం. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. గిర్మాపూర్లో నిర్మించిన దాబాపై కూడా నోటీసులుజారీచేశాం.

# మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 21 కాంగ్రెస్‌లో చేరిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపాలని స్పీకర్ కార్యాలయం నిర్ణయించింది. దీంతో తెలంగాణలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఈ పరిణామం బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల మధ్య మరోదఫా రాజకీయ యుద్ధానికి తెరలేపే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో, ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు అవుతుందా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని, ఈ విషయంలో స్పీకర్ కార్యాలయం జాప్యం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలకమైన తీర్పునిచ్చింది. రాజకీయ ఫిరాయింపు కేసులపై స్పీకర్ జాప్యం చేయడం తగదని, అలా చేస్తే న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేసింది.ఒక పార్టీ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరితే, అతని అనర్హతపై స్పీకర్ సహేతుకమైన కాలపరిమితిలోగా నిర్ణయం తీసుకోవాలని, అది మూడు నెలలకు మించకుండా ఉండాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుపై తెలంగాణ స్పీకర్ కార్యాలయం స్పందించింది. ఒకవేళ ఇంకా ఆలస్యం జరిగితే, బీఆర్ఎస్ నేరుగా సుప్రీంకోర్టు తలుపులు మరోసారి తట్టే అవకాశం కలుగుతుంది. అప్పుడు నిర్ణయం అత్యున్నత న్యాయస్థానం చేతుల్లోకి వెళుతుంది. ఈ కారణంగానే స్పీకర్ కార్యాలయం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. ఇవాళో రేపో ఈ మేరకు స్పీకర్ నుంచి పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు అందనున్నాయి.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు అందిన తర్వాత అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఈ నోటీసులను అందుకున్న తర్వాత, ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా స్పీకర్ ప్రశ్నలకు సమాధానాలు పంపాల్సి ఉంటుంది. పార్టీ మారడానికి గల కారణాలను వివరించాల్సి ఉంటుంది. ఫిరాయింపుల చట్టంలోని లొసుగులను ఆధారంగా చూపించే అవకాశాలు ఉన్నాయి. అంటే, తమ పార్టీ చీలిందని, చీలిక వర్గమైన తమకే మెజారిటీ ఉందని, తమ సభ్యత్వం చెల్లుబాటు అవుతుందని వాదించే అవకాశాలను కూడా కొట్టిపారేయలేం. ఈ అంశంపై స్పీకర్ ఎమ్మెల్యేల వాదనలను ఒక్కొక్కరిగా పిలిచి వినవచ్చు. వారి వాదనల అనంతరం, చట్టపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత స్పీకర్ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టవచ్చు. ఇక సుప్రీంకోర్టు మార్గదర్శకాలను బట్టి త్వరలోనే దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అయితే, ఎమ్మెల్యేల వాదనలను వినేందుకు తగినంత సమయం స్పీకర్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ లోగా రాజకీయ పరిణామాలు ఎలాగైనా మారవచ్చు. అంటే, మరికొంతమంది ఎమ్మెల్యేలను అధికార పార్టీ తన వైపు ఆకర్షించే అవకాశం ఉంది. అదే జరిగితే, అసెంబ్లీలో చీలిక వర్గం మెజారిటీ తమదేనని, బీఆర్ఎస్ పార్టీ తమదేనని చీలిక వర్గం చెప్పుకునే అవకాశం ఉంది. సరిగ్గా మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన పార్టీని చీల్చినట్లు బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీ చీల్చే అవకాశాలు ఉన్నాయి. అయితే, బీఆర్ఎస్ గతంలో ఇలా చేసినందుకే పలుమార్లు ఆ పార్టీని కాంగ్రెస్ నేతలు తప్పుబట్టారు. మళ్ళీ అదే పనిని కాంగ్రెస్ చేస్తే నైతికంగా ప్రజల్లో పలుచన అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ స్పీకర్ కఠిన నిర్ణయం తీసుకుంటే, పది మంది ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు అవుతుంది. దీంతో, పది నియోజకవర్గాల్లో తిరిగి ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుంది.స్పీకర్ పది మంది ఎమ్మెల్యేలపై విచారణ తర్వాత వేటు వేయకపోతే అది కాంగ్రెస్‌కు లాభిస్తుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య పెరుగుతుంది. ఇదే అదునుగా మరికొంతమంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లాక్కునే అవకాశాలు ఉన్నాయి. స్పీకర్ సభ్యత్వం రద్దు చేయకుండా మరికొంత కాలం జాప్యం చేసినా కాంగ్రెస్‌కు అది లాభమే. అయితే, ఎక్కువ కాలం నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఉండలేని పరిస్థితి ఉంది. అదే చేస్తే, మళ్ళీ సుప్రీంకోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకునే అవకాశం ఉంది.ఇక, బీఆర్ఎస్ విషయానికి వస్తే, స్పీకర్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకపోతే అది పెద్ద ఎదురుదెబ్బే. తిరిగి న్యాయస్థానం మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుంది. దీనిపై న్యాయస్థానం నిర్ణయం తీసుకునేలోగా పుణ్య కాలం గడిచిపోవచ్చు. మరికొంతమంది ఎమ్మెల్యేలు చేజారిపోవచ్చు. పార్టీ మనుగడ ప్రశ్నార్థకం కావచ్చు. కార్యకర్తల మనోధైర్యం దెబ్బతింటుంది. పార్టీ నాయకత్వంపై విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇక, సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని స్పీకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒకవేళ పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే, అప్పుడు మాత్రం బీఆర్ఎస్‌కు నైతిక బలం చేకూరుతుంది. పది నియోజకవర్గాల్లో ఎన్నికల్లో సానుభూతితో పోటీ దిగే అవకాశం ఉంటుంది.స్పీకర్ పది మంది ఎమ్మెల్యేల అనర్హతపై తీసుకునే నిర్ణయం కేవలం చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాకుండా, తెలంగాణ రాజకీయాలను మార్చివేసే ప్రక్రియగా చూడాల్సిన అవసరం ఉంది. అధికార, ప్రతిపక్షాల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ఓ ప్రక్రియగా దీన్ని చెప్పవచ్చు.

# డిసెంబర్ 1 నుంచి కొత్త లిక్కర్ పాలసీ

హైదరాబాద్, ఆగస్టు 21, ఒక్క సారి లిక్కర్ దుకాణం లాటరీలో తగిలితే లైఫ్ సెటిల్ అయిపోతుందని కొంత మంది అనుకుంటూ ఉంటారు. అందుకే అప్లికేషన్ ఫీజు కాస్త ఎక్కువైనా.. ఆ వ్యాపారంతో సంబంధం లేని వాళ్లు కూడా అప్లయ్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు మరో సారి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం 2025-2027 కాలానికి మద్యం దుకాణాల (ం4) లైసెన్సుల జారీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ లైసెన్సులు డిసెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2027 వరకు చెల్లుబాటులో ఉంటాయి. డిసెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2027 వరకు 2 సంవత్సరాలు లైసెన్స్ కాలపరిమితి ఉంటుంది. తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. వాటికి లైసెన్సులు జారీ చేస్తారు. ఒక్కో అప్లికేషన్‌కు నాన్-రిఫండబుల్ ఫీజు రూ. 3 లక్షలుగా ఖరారు చేశారు. గత లైసెన్స్ కాలంలో (2023-25) ఈ ఫీజు రూ. 2 లక్షలు మాత్రమే ఉండేది. ఈ ఏడాది లక్ష రూపాయలు పెంచారు. జనాభా ఆధారంగా ఆరు స్లాబ్‌లలో లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. జనాభా 5,000 వరకు సంవత్సరానికి రూ. 50 లక్షలు లైసెన్స్ ఫీజు చెల్లించారు. 5,000 నుంచి 50,000 జనాభా ఉన్న చోట ఏటా రూ. 55 లక్షలు ఫీజు చెల్లించాలి. అలాగే 50,000 నుంచి 1 లక్ష జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 60 లక్షలు లక్ష నుంచి 5 లక్షలు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 65 లక్షలు, 5 లక్షలు నుంచి 20 లక్షలు జనాభా ఉన్న నగరాల్లో రూ. 85 లక్షలు 20 లక్షల పైబడి జనాభా ఉన్న నగరాల్లో మద్యం దుకాణానికి రూ. 1 కోటి 10 లక్షలు ఏడాదికి లైసెన్స్ ఫీజులుగా ఖరారు చేశారు. ఈ ఫీజును ఏడాదికి ఆరు సమాన వాయిదాల్లో చెల్లించాలి. అదనంగా, స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ూఖీఖ) రూ. 5 లక్షలు సంవత్సరానికి చెల్లించాలి. గత ఏడాది మొత్తం దుకాణాల్లో 15 శాతం గౌడ్ సామాజిక వర్గానికి, 10 శాతం షెడ్యూల్డ్ కులాలకు (ూఅ), 5 శాతం షెడ్యూల్డ్ తెగలకు (ూ) రిజర్వ్ చేశారు. ఈ సారి కూడా ఆ రిజర్వేషన్లు కొనసాగనున్నాయి. రిజర్వేషన్ దుకాణాలు జిల్లాలోని సంబంధిత సామాజిక వర్గ జనాభా ఆధారంగా కేటాయిస్తారు. లైసెన్సులు లాటరీ విధానం (డ్రా ఆఫ్ లాట్స్) ద్వారా కేటాయిస్తారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతుంది. ఎక్సైజ్ కమిషనర్ షెడ్యూల్‌ను ప్రకటిస్తారు.ం4 దుకాణాలను వాక్-ఇన్ స్టోర్స్‌గా మార్చుకునేందుకు అవకాశం ఉంది, దీనికి అదనంగా రూ. 5 లక్షలు ఏడాదికి చెల్లించాల్సి ఉంటుంది. ఏ ప్రాంతంలోఅ?యనా కొన్ని దుకాణాలు కేటాయించబడకపోతే, ఎక్సైజ్ శాఖ లేదా తెలంగాణ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటిని నిర్వహిస్తుంది. లేకపోతే రీ-నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. గతంలో (2023-25) 1.31 లక్షల అప్లికేషన్ల ద్వారా రూ.2,639 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి, ఫీజు పెంపు కారణంగా ఆదాయం మరింత ఎక్కువగా ఉండవచ్చుని అంచనా.

# హైదరాబాద్ టూ చెన్నై, బెంగళూరు ట్రైన్స్

## 3 గంటల్లో డెస్టినేషన్

హైదరాబాద్, ఆగస్టు 21,విశ్వనగరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ముంబయి, చెన్నై, బెంగళూరులతో అనుసంధానించేందుకు హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ల నిర్మాణం ఊపందుకుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఈ నగరాలకు మూడు గంటల్లోనే చేరుకునే అవకాశం కలుగనుంది హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ఇప్పటికే రైల్వే బోర్డుకు చేరింది. ఈ మార్గం గంటకు గరిష్టంగా 350 కి.మీ.. సగటున 250 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందించారు. ఈ కారిడార్‌లో మొత్తం 11 స్టేషన్లు ఉంటాయి. ఇందులో తెలంగాణ పరిధిలో సుమారు 170 కి.మీ దూరం ఉంటుంది, ఇందులో హైదరాబాద్, జహీరాబాద్‌లలో రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగానే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది.ఇక హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరులకు రెండు వేర్వేరు హైస్పీడ్ రైలు కారిడార్ల తుది సర్వే పనులు జరుగుతున్నాయి. వీటి మొత్తం దూరం తెలంగాణలో 580 కి.మీ. ఉంటుందని అంచనా. రైల్వే అనుబంధ సంస్థ 'రైట్స్' ఈ ప్రాజెక్టుల కోసం ప్రాథమిక అలైన్‌మెంట్‌లను రూపొందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# ఉత్తరాంధ్ర కేంద్రంగా రాజకీయం

విశాఖపట్టణం, ఆగస్టు 21, ఉత్తరాంధ్రపై( జనసేన ఫోకస్ పెట్టింది. ఉత్తరాంధ్రలో బలం పెంచుకోవాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో విశేష ప్రభావం చూపింది జనసేన. సీట్లతో పాటు ఓట్ల పరంగా మంచి మార్కులే సాధించింది. అందుకే దానిని కొనసాగిస్తూ.. మరింత బలంగా ముందుకెళ్లాలని చూస్తోంది. అందులో భాగంగా ఈనెల 30న విశాఖ నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. అందుకు సంబంధించి ఏర్పాట్లను కూడా చేస్తోంది. జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పిఠాపురంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. అటు తర్వాత పార్టీ పరంగా ఇది రెండో సభ. విశాఖ మున్సిపల్ స్టేడియంలో ఈ సభ జరగనుంది. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జనసేనకు పట్టున్న ప్రాంతం కావడంతో సభ భారీ స్థాయిలో జరుగుతుందని అంచనాలు ఉన్నాయి.గోదావరి జిల్లాల తర్వాత జనసేనకు పట్టున్న ప్రాంతం విశాఖ మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఆ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలకు పోటీచేసి అన్నిచోట్ల గెలిచింది. విశాఖ దక్షిణం, అనకాపల్లి, ఎలమంచిలి, పెందుర్తి, చోడవరంలో ఘనవిజయం సాధించింది. అదే సమయంలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గాలను సైతం కైవసం చేసుకుంది. అటు కూటమి గెలుపులో కీలకపాత్ర పోషించింది. అయితే ఈసారి ఉత్తరాంధ్రలో ఇప్పుడు లభించిన ఏడు స్థానాలతో పాటు మరి కొన్ని స్థానాల్లో గెలుపు కోసం వ్యూహరచన చేస్తోంది. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తికానుంది. ఉత్తరాంధ్రలో పెరిగే సీట్లపై ఇప్పటినుంచి ఫోకస్ పెట్టాలని భావిస్తోంది. దీనిపై పార్టీ శ్రేణులకు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారు.విశాఖలో కూటమి నిలబడాలి అంటే జనసేన మద్దతు కీలకము. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పట్టు కోసం ఆరాటపడుతూనే ఉంది. కానీ పట్టు పెంచుకోలేకపోతోంది. అయితే గత ఎన్నికల్లో జనసేన మద్దతు కూటమికి దక్కడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గల్లంతు అయింది. ఇక్కడ పవన్ అభిమానులు అధికం. కాపు సామాజిక వర్గ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే జనసేన ఇక్కడ ఎంత బలోపేతం అయితే కూటమికి అంత లాభం. అందుకే ఈనెల 30న జనసేన విస్తృత

### ప్రతిపక్షంలో ఉంటేనే ప్రశ్నలా...

స్థాయి సభకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించనుంది. చాలా రోజుల తర్వాత జనసేన సభ కావడంతో ఆ పార్టీ హైకమాండ్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇటీవల కూటమిలో సమన్వయ లోపం కనిపిస్తోంది. ప్రధానంగా జన సేన అభిమానులు సోషల్ మీడియాలో తలోవైపుగా మాట్లాడుతున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్కడికక్కడే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ట్రాప్ చేస్తోంది. దానికి చెక్ చెప్పాలంటే పార్టీ శ్రేణులకు ఒక కీలక పిలుపు అవసరం. కచ్చితంగా పార్టీ బలోపేతంపై సూచనలు చేస్తూనే.. పవన్ కళ్యాణ్ పార్టీలో గాడి తప్పుతున్న సమన్వయ లోపాన్ని కూడా సరిచేసే అవకాశం ఉంది. అందుకే ఈ సమావేశం పార్టీ శ్రేణులతో పాటు కూటమికి ప్రతిష్టాత్మకం.అధికారంలో ఉన్నవారికి అంతా బాగున్నట్లే కనపడుతుంది. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఎక్కువగా వినిపిస్తుంది. అది ఎవరైనా కావచ్చు. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం చేసే తప్పొప్పులు కనిపించవు. అదే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం అధికార పార్టీ చేసే ప్రతి పని తప్పుగానే కనపడుతుంది. కానీ తాము అధికారంలో ఉన్నప్పుడు మాత్రం అంతా అభివృద్ధి కనిపిస్తుంది. ఇప్పుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విషయంలోనూ అదే జరుగుతుంది. కూటమిలో ఉన్నప్పుడు అధికార పార్టీని విమర్శించడం సబబు కాదు. అలాగని ప్రతి విషయంలో తలూపడం కూడా అంత కరెక్ట్ కాదన్నది సొంత పార్టీ జనసేన నేతల నుంచి వినిపిస్తున్న మాట. ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఎలా ఉన్నారో అలాగే ఉండాలని అభిమానులు కూడా కోరుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటయి దాదాపు పదమూడు నెలలు గడిచిపోతుంది. ఈ పదమూడు నెలల కాలంలో అనేక విషయాల్లో ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ప్రజలు ఆందోళన బాట పడుతున్నారు. వైసీపీ నిరసనలు చేపట్టడం వేరు, అది రాజకీయ కోణంలో చూడాలి. కానీ కమ్యూనిస్టు పార్టీల నుంచి వచ్చే ప్రశ్నలకు పవన్ కళ్యాణ్ కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. స్మార్ట్ మీటర్ల విషయంలో సీపీఎం పెద్ద యెత్తున ఆందోళన గత కొంతకాలం నుంచి చేస్తుంది. అయితే స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వం ముందుకు వెళుతూనే ఉంది. దీనిని ఏ పరిస్థితుల్లోనూ పవన్ కళ్యాణ్ అభ్యంతరం చెప్పకపోవడాన్ని కూడా పలువురు సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్నారు. మరొకవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉన్నప్పటికీ, మరొక స్టీల్ ప్లాంట్ ను అదే జిల్లాలో నెలకొల్పడంతో పాటు ఆ ప్రయివేటు స్టీల్ ప్లాంట్ కు గనులు కేటాయించాలని కోరడం పై సీపీఐ కూడా అభ్యంతరం చేసింది. అలాగే విశాఖపట్నంలోని కొన్ని విభాగాలు ప్రయివేటు పరం చేస్తూ యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసిందని స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం వారిని పట్టించుకోకుండా, కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని సమర్థించడమేంటని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అందుకే పవన్ కళ్యాణ్ చరిష్మా ఎన్నికలకు ముందు ఒకలా.. తర్వాత ఒకలా మారిందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు....

ఏలూరు, ఆగస్టు 21, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు దాటిపోయినా.. కనీస సౌకర్యాలు ఎరుగని గ్రామాలు ఎన్నో. అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిన ఊర్లు ఎన్నో.. ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా వాటి ఫలితాలు అందని లబ్ధిదారుల ఎంతో మంది ఉంటారు. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి తమ ప్రాంతంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలంటూ ఎటపాక స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. సుమారుగా దశాబ్దకాలంగా ఈ డిమాండ్ ఉంది. అయితే ఎట్టకేలకు వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది.ఈ ప్రాంతంలోని విలీన మండలాల వాసులు నిత్యం తెలంగాణలోని భద్రాచలానికి రాకపోకలు సాగిస్తూ ఉంటారు. విద్య, వైద్యం సహా ఇతరత్రా పనుల కోసం భద్రాచలం వెళ్లి వస్తుంటారు. అయితే ముంపు గ్రామాల బస్సులు కేవలం భద్రాచలం వరకే రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఎటపాక మండలంలోని ఐదు పంచాయతీలకు వెళ్లాలంటే తెలంగాణ మీదుగానే రాకపోకలు సాగించాలి. ఈ నేపథ్యంలో ఎటపాకలో బస్టాండ్ నిర్మించాలని కొన్నేళ్లుగా ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం నుంచి బస్టాండ్ ఏర్పాటు కోసం గ్రీన్ సిగ్నల్ రావటంతో.. విలీన మండలాల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత భద్రాచలం గ్రామీణ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. దీంతో విలీన గ్రామాలతో ఎటపాక మండలం ఏర్పాటు చేశారు. ఇక విలీన మండలాల ప్రజల ఇబ్బంది, విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని చింతూరులో బస్టాండ్ నిర్మించారు. ప్రస్తుతం గోకవరం డిపో నుంచి భద్రాచలం వరకు బస్సులు నడుస్తున్నాయి. అయితే ఎటపాక మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలంటూ ఎటపాక ప్రజలు గతంలో పలుమార్లు ప్రభుత్వ అధికారులు వినతులు అందించారు. అయితే ప్రయోజనం లేకుండా పోయింది.అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. స్త్రీశక్తి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నారు. అయితే ఎటపాక మండలంలో బస్టాండు లేకపోవటంతో స్థానిక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. ఎటపాకలో బస్టాండు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ మేరకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్టీసీ రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ ఇతర అధికారులు ఇటీవల ఎటపాకలో బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. దీంతో ఈ ప్రాంతవాసుల పదేళ్ల ఎదురుచూపులకు తెరపడినట్లైంది.

## మరో వివాదంలో టీడీపీ ఎమ్మెల్యే

కర్నూలు, ఆగస్టు 21, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు.లుగుదేశం పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తలనొప్పులు తప్పడం లేదు. టీడీపీ ఎమ్మెల్యేలు వరుస వివాదాల్లో చిక్కుకోవటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. అధినేత చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు, హెచ్చరికలు జారీ చేస్తున్నా.. ఎమ్మెల్యేలు వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఇలా వివాదాల్లో చిక్కుకోవటం తెలిసిందే. తాజాగా మరో టీడీపీ ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు. టీడీపీకి చెందిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తాజాగా వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , అతని అనుచరులు అటవీ శాఖ సిబ్బందిపై దాడి చేసినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. అటవీ శాఖను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చూస్తున్నారు. తాము ఎమ్మెల్యేపై పవన్ కు ఫిర్యాదు చేస్తామని అటవీ శాఖ అధికారులు ప్రకటించారు. శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, తన అనుచరులతో కలిసి, నల్లమల అటవీ ప్రాంతంలో రాత్రి సమయంలో లెపర్డ్ పెట్రోలింగ్‌లో ఉన్న అటవీ శాఖ సిబ్బందిపై దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అటవీ శాఖ సిబ్బంది అయిన రామానాయక్, గురవయ్య, మోహన్ కుమార్, కరీముల్లాపై ఈ దాడి జరిగినట్లు కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అర్ధరాత్రి సమయంలో అటవీ శాఖ సిబ్బంది రాత్రి పెట్రోలింగ్‌ను అడ్డుకున్నాడని, వారి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాడని చెబుతున్నారు. అటవీ సిబ్బందిని ఒక వాహనంలో బలవంతంగా తీసుకెళ్లి, ఒక గెస్ట్ హౌస్‌లో బంధించి, శారీరకంగా దాడి చేసినట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ దాడిలో సిబ్బంది మొబైల్ ఫోన్‌లు , వాకీ-టాకీలు స్వాధీనం చేసుకోబడినట్లు అటవీ శాఖ అధికారులు ఆరోపించారు. అటవీ శాఖ సిబ్బంది ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఈ ఘటనను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రకటించారు. వైసీపీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దౌర్జన్యంతో వ్యవహరించాడని, ఇది రాష్ట్రంలో చట్టం , శాంతిభద్రతల పరిస్థితిని ప్రశ్నార్థకం చేస్తోందని మండిపడింది.ఈ ఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్ ను అటవీ శాఖ అధికారులచే విడుదల చేసినట్లుగా తెలుస్తోంది. అటవీ శాఖ అధికారులు ఈ ఘటనను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు, మరియు బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు లేదా అటవీ శాఖ కేసు నమోదు చేసినట్లు స్పష్టమైన సమాచారం లేదు. అయితే, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అటవీ శాఖ సిబ్బందితో ఘర్షణ విషయంలో ఎమ్మెల్యే తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. వివాదాలకు అవకాశం ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్పు ఎవరిదైనా సరే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని.. మొత్తం వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## విశాఖ కేంద్రంగా వ్యూహ రచనలు

విశాఖపట్టణం, ఆగస్టు 21,ఆగస్టు 30, 2025న విశాఖపట్నంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశం జనసేన అధినేత , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుండి జనసేన కార్యకర్తలు, నాయకులు హాజరవుతారు. జనసేన పార్టీ కార్యకర్తలు మరియు నాయకులను ఏకతాటిపైకి తీసుకురావడం, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలను చర్చించడం కోసం దీనిని ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో కార్యకర్తలకు ముఖ్యమైన సందేశం ఇవ్వనున్నారు, ఇది పార్టీ లక్ష్యాలు, కూటమి ప్రభుత్వంలో జనసేన పాత్ర, రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల నుండి జనసేన కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం రెండు రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేయడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని బావిస్తున్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆగస్టు 19న విశాఖపట్నంలోని పౌర గ్రంథాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను సమీక్షించారు. జనసేన పార్టీ తన మొదటి ఆవిర్భావ సభను 2014లో విశాఖపట్నంలోనే నిర్వహించింది. 2024 ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం పార్టీ, మరియు భారతీయ జనతా పార్టీతో కలిసి ఔఆం కూటమిగా పోటీ చేసి, 175 అసెంబ్లీ సీట్లలో 164 సీట్లను గెలుచుకుంది. జనసేన 21 అసెంబ్లీ సీట్లు , 2 లోక్‌సభ సీట్లను 100% స్ట్రైక్ రేట్‌తో గెలిచింది. ఈ సమావేశం ఈ విజయాన్ని జరుపుకోవడానికి, భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించడానికి ఒక వేదికగా ఉపయోగపడవచ్చునని క్యాడర్ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఔఆం కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక భాగస్వామిగా ఉంది. ఈ సమావేశం ప్రభుత్వంలో జనసేన బాధ్యతలను , రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించడంపై చర్చిస్తారు. జనసేన తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికలలో 8 సీట్లలో పోటీ చేసింది, కానీ గెలవలేదు. ఈ సమావేశం తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఒక అవకాశంగా ఉపయోగపడవచ్చునని భావిస్తున్నారు. ఏపీలో జనసేన పార్టీ విజయం తర్వాత పవన్ కళ్యాణ్ బిజీ అయిపోయారు. డిప్యూటీ సీఎంగా ఆయన తీరిక లేకుండా ఉంటున్నారు. అదే సమయంలో ఆయన పూర్తి చేయాల్సిన సినిమాలనూ గ్యాప్‌లలో పూర్తి చేస్తున్నారు. ఇక పార్టీపై కూడా దృష్టి సారించాలని అనుకుంటున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగాల్సి ఉంది. అదే సమయంలో ఏపీలోనూ కూటమి పార్టీలతో సమన్వయం చేసుకోవడంపై ఆయన కసరత్తు చేయాల్సి ఉంది. ఇప్పటికీ సోషల్ మీడియాలో కొంత మంది పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. పిఠాపురంలో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో చాలా వరకూ పవన్ కళ్యాణఅ సందేశం ఇచ్చారు. విశాఖ సమావేశంలో కీలకమైన మరిన్ని అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు.

## అరుణ..కథ చాలా ఉంది

### 28 లక్షల ఫ్లాట్ 3 లక్షలే చెల్లింపు

నెల్లూరు, ఆగస్టు 21,నెల్లూరు లేడీ డాన్‌గా ప్రచారం పొందుతున్న నిడిగుంట అనే మహిళకు కోర్టు పధ్నాలుగు రోజుల రిమాండ్ విధించింది. కారు ఢిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఆమెపై ఓ సెటిమెంట్ కేసు నమోదైన కేసులో అరెస్టు చేశారు. అపార్ట్మెంట్ ఓనర్ తో ఫ్లాట్ కొనేందుకు రూ.28 లక్షల బేరం కుదుర్చుకుని రూ.3 లక్షలు మాత్రమే చెల్లించిన అరుణ ..మిగతా డబ్బులు చెల్లించకుండా యజమానిని బెదిరించింది. 2024లో కొంతమంది వ్యక్తులతో కలిసి ఓనర్ ని బెదిరించి..మెడపై కత్తి పెట్టి తనపేరు మీదకి ఫ్లాట్ మార్చిలని బెదిరింపులకు పాల్పడిందని పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గత వారం నెల్లూరు జైల్లో జీవిత ఖైదు పడిన కరుడుగట్టిన నేరస్తుడు అయిన శ్రీకాంత్ కు పెరోల్ లభించింది. రెండు జిల్లాల ఎస్పీలు పెరోల్ ను వ్యతిరేకించారు. ఆయన ఓ సారి జైలు నుంచి పారిపోయాడని..అత్యంత తీవ్రమైన నేరాలు చేసే వ్యక్తి అని.. బయటకు వెళ్తే మళ్లీ నేరాలు చేస్తారని ఎస్పీలు స్పష్టం చేశారు. అయితే ఆయనకు పెరోల్ ఇస్తూ నేరుగా హోం సెక్రటరీ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. దీనికి కారణం నిడిగుంట అరుణ పెద్ద ఎత్తున లాబియింగ్ చేయడమేనన్న ఆరోపణలు వచ్చాయి. తర్వాత మెల్లుగా అరుణ గురించిన వివరాలన్నీ బయటకు వచ్చాయి. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఆమె రెండు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులను గుప్పిట పెట్టుకుని పెద్ద ఎత్తున దందాలు చేసిందని.. దిశ యాప్ ప్రచారకర్తగా ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు జీవిత ఖైదీగా ఉన్న రౌడీషీటర్ శ్రీకాంత్ ఆస్పత్రిలో ఉన్నప్పుడు పరిచయం పెంచుకుని అతనితో జైలు నుంచే సెటిల్మెంట్లు చేయించిందన్న ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో శ్రీకాంత్ జైలు నుంచి పరారయ్యారు. పోలీసులు పట్టుకోలేదు. చాలా కాలం తర్వాత లొంగిపోయారు తరవాత ఆయనకు పెరోల్ వచ్చింది. పోలీసు ఉన్నతాధికారులను గుప్పిట పట్టుకుని.. కొంత మంది ప్రజా ప్రతినిధుల సిఫారసులతో ఆమె.. నెల్లూరులో సెటిల్మెంట్లు చేయించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.. ఇప్పుడు కూడా శ్రీకాంత్ కు పెరోల్ రావడానికి ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలు సిఫారసు చేశారని అంటున్నారు. వారెవరు అన్నదానిపై స్పష్టత లేకపోయినా.. నేరుగా హోంసెక్రటరీ నుంచి ఉత్తర్వులు రాడవంతో చాలా పెద్ద స్థాయిలోనే అరుణ ప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. ఆమె దందాలపై ఇప్పటికే ఆరోపణలు ఉండటంతో.. కేసుల్ని బయటకు తీసిన పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సమాచారం కూడా ఆమెకు ముందుగానే తెలిసింది. పోలీసు వర్గాల్లో ఇప్పటికీ ఆమెకు పట్టు ఉందని.. అందుకే ముందుగానే అరెస్టు సమాచారం తెలియడంతో కారు ఢిక్కీలో దాక్కుని .. సెల్ఫీ వీడియో తీసి.. మీడియాకు విడుదల చేశారు. ఆ తర్వాత పోలీసులు ఆమెను అద్దంకి వద్ద అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించింది.

## కసిరెడ్డి ఆస్తులు జప్తు

విజయవాడ, ఆగస్టు 21మద్యం కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏ1 గా ఉన్న రాజ్ కెసిరెడ్డి ఆస్తులను జప్తు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం విధాన వ్యవహారంలో అక్రమాలకు పాల్పడడం ద్వారా కెసిరెడ్డి సుమారు రూ.13 కోట్ల విలువైన ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. కెసిరెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రుల పేర్లతోనూ ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయన ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## పీ 4పై చంద్రబాబు ఆశలు

విజయవాడ, ఆగస్టు 21,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్థోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు. గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల



కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళుతున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది.

## కొత్త ప్రియుడి కోసం.. భర్తను చంపి...


విజయవాడ, ఆగస్టు 21అక్రమ సంబంధాలు ఎన్నో ప్రాణాలను బలితీసుకుంటున్నాయి.. భార్య భర్తలు.. ఒకరి ప్రాణాలు మరోకరు తీసుకునే స్థాయికి దిగజారడంతోపాటు.. దారుణాలకు పాల్పడుతున్నారు.. ముఖ్యంగా పరాయి వ్యక్తి మోజులో కట్టుకున్న భర్తలను.. భార్యలు హత్య చేయిస్తున్న ఘటనలు ఇటీవల నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా.. ప్రియుడి కోసం ఓ మహిళ.. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను చంపింది.. ఈ దారుణ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. ప్రేమించి పెళ్లి చేసుకుని 15 ఏళ్లుగా అన్యోన్యంగా ఉన్న వారి కుటుంబంలో.. వివాహేతర సంబంధం హత్యకు దారి తీసింది. ప్రియుడితో కలిసి ఓ వివాహిత భర్తను హత్య చేసిన ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం వెంకట నరసింహపురంలో చోటుచేసుకుంది.. వివరాల ప్రకారం.. లక్ష్మణ్, పావని 15 ఏళ్ల క్రితం పెద్దలను ఎదిరించి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో.. లక్ష్మణ్, పావని వెంకట నరసింహపురంలో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కాగా.. వారితో కలిసి నివాసం ఉంటున్నారు.

# ఎక్కువగా ఆవలింతలు వస్తున్నాయా? ఇవి ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సంకేతమో తెలుసా?



ఆవలింతలు మనందరికీ అనుభవమే.మన శరీరంలోని సహజ ప్రక్రియలలో ఒకటి. ఇవి సాధారణంగా నిద్ర వస్తున్నప్పుడు, బోర్ కొట్టినప్పుడు, అలసట వంటివాటికి సంకేతంగా వస్తుంటాయి. ఎదుటివారు ఆవలిస్తుంటే మనకు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది ఒక సహజమైన శారీరక చర్య. కానీ, ఒక్కోసారి ఎక్కువగా ఆవలింతలు రావడం వెనుక కొన్ని కారణాలు ఉంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఆవలింతలు ఎందుకు వస్తాయి? ఆవలింత అనేది ఒక సహజమైన శ్వాసకోశ చర్య. ఇది సాధారణంగా నోరు తెరిచి, లోతుగా గాలి పీల్చుకుని, నెమ్మదిగా వదలడం. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, తరచుగా అధికంగా ఆవలింతలు వస్తుండటం ఆరోగ్య సమస్యల గురించి సంకేతమివ్వవచ్చు. నిద్ర – అలసట: నిద్రలేమి, అలసట లేదా మగతగా ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శరీరం విశ్రాంతి తీసుకోవాలని సంకేతం చేస్తుంది. శరీరానికి తగినంత విశ్రాంతి లేనప్పుడు, మెదడు, శరీరం నెమ్మదిస్తాయి, దీనివల్ల ఆవలింతలు వస్తాయి. బోరు కొట్టడం : బోర్ కొట్టినప్పుడు లేదా నిస్తేజంగా ఉన్నప్పుడు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది మెదడును ఉత్తేజపరచడానికి ఒక మార్గం. ఆవలింతలు మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సహాయపడతాయి, ఇది మనల్ని మరింత అప్రమత్తంగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: కొత్త పరిశోధనల ప్రకారం, ఆవలింతలు మెదడును చల్లబరచడానికి సహాయపడతాయి. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఆవలింతల ద్వారా చల్లని గాలి పీల్చడం వల్ల మెదడు ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేసినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా రావడానికి ఇది ఒక కారణం. రైలు బోగీలో ఒంటరిగా యువతి, కన్నేసిన కామాంధుడు । ఇతరులు ఆవలింతలు వేయడం చూసినప్పుడు మనకు కూడా ఆవలింతలు రావడం సహజం. ఇది సానుభూతి, సామాజిక బంధంతో ముడిపడి ఉంటుంది. ఇతరుల భావోద్వేగాలను గుర్తించడంలో, ప్రతిస్పందించడంలో మనకున్న సహజ సామర్థ్యం వల్ల ఇది జరుగుతుంది. వైద్య పరిస్థితులు: కొన్నిసార్లు, ఎక్కువగా ఆవలింతలు రావడం కొన్ని వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు, ముఖ్యంగా ఇతర లక్షణాలు కూడా ఉంటే. కొన్ని వైద్య పరిస్థితులు ఆవలింతలను పెంచుతాయి: గుండె సమస్యలు: గుండె చుట్టూ రక్తస్రావం లేదా గుండెపోటు వంటి గుండె సమస్యలు ఉన్నప్పుడు, మెదడుకు రక్త ప్రవాహం తగ్గుతుంది. దీనివల్ల ఆవలింతలు వస్తాయి. ఒక్కొసారి మూర్ఛ వచ్చే ముందు లేదా మూర్ఛ సమయంలో కొందరికి ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. మెదడు కణితులు: మెదడులో కణితులు లేదా స్ట్రోక్ కారణంగా మెదడు దెబ్బతిన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. నాడీ సంబంధిత వ్యాధిలో, మెదడు, వెన్నుపాములోని నరాల కవచం దెబ్బతింటుంది. ఇది ఆవలింతలను పెంచుతుంది. వాగస్ నాడి అనేది మెదడు నుండి శరీరంలోని అనేక భాగాలకు వెళ్లే ఒక పెద్ద నాడి. ఈ నాడి ఉద్దీపన చెందినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఇది వికారం, వాంతులు మరియు గొంతు నొప్పి వంటి సమస్యలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. మందులు: కొన్ని యాంటిడిప్రెసెంట్స్, యాంటిహిస్టామైన్స్ మరియు నొప్పి నివారణ మందులు వంటి కొన్ని మందులు దుష్ప్రభావాలుగా ఆవలింతలను పెంచుతాయి. ఎప్పుడు ఆందోళన చెందాలి? సాధారణంగా ఆవలింతలు ప్రమాదకరమైనవి కావు. కానీ, మీరు తరచుగా, ఎక్కువగా ఆవలింతలు వేస్తుంటే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం . విపరీతమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, గుండె దడ, తల తిరగడం, బలహీనత, శరీర భాగాలలో తిమ్మిర్లు ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# మూడు రోజులు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?



స్మార్ట్‌ఫోన్‌లు ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగమయ్యాయి. వాటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అయితే కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కనెక్ట్ చేయడానికి సహాయపడతాయి.ఫోన్ కాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, సోషల్ మీడియా ద్వారా సులభంగా ఇతరులతో సంభాషించవచ్చు. అయితే స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వ్యసనంగా మారవచ్చు. వరుసగా మూడు రోజుల పాటు దూరంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత నిరంతర నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌ల నుండి విముక్తి లభిస్తుంది.ఒత్తిడి, ఆందోళన స్థాయిలు తగ్గుతాయి.మనస్సు ప్రశాంతంగా, ఏకాగ్రత పెరుగుతుంది. మెరుగైన నిద్ర స్క్రీన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల నిద్ర హార్మోన్ల ఉత్పత్తి మెరుగుపడుతుంది.గాఢమైన, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. కంటి ఆరోగ్యం దీర్ఘకాలం స్క్రీన్ చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల కళ్ళకు విశ్రాంతి లభిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యం తక్కువ కదలిక, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల శారీరక శ్రమ పెరుగుతుంది.శరీరం చురుకుగా ఉంటుంది. !" సామాజిక సంబంధాలు ఫోన్ లేకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు.వ్యక్తిగత సంబంధాలు బలపడతాయి.సంతోషంగా ఉంటారు. ఉత్పాదకత పెరుగుదల ఏకాగ్రత మెరుగుపడటం వలన పనిలో ఉత్పాదకత పెరుగుతుంది.సృజనాత్మకత పెరుగుతుంది.మానసిక ఆరోగ్యంమానసిక స్థితి మెరుగుపడుతుంది.నిరాశ, కుంగుబాటు వంటివి తగ్గుతాయి.

# ఇలా చేస్తే చాలు ..గర్భం వద్దన్నా వచ్చేస్తోంది..!

ఈ రోజుల్లో పది మంది పెళ్లయిన జంటల్లో ఇద్దరు, ముగ్గురిలో సంతానం గురించి బాధపడుతున్న వారే దర్శనం ఇస్తున్నారు. సంతానం కోసం డాక్టర్ల చుట్టూ తిరుగుతూ.. డబ్బుతో పాటు, తమ విలువైన సమయాన్ని కూడా వృథా చేసుకుంటున్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఈ సంతనోత్పత్తి సమస్యకు చెక్ పెట్టవచ్చు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకుంటే ఈజీగానే గర్భం దాల్చే అవకాశాలు లేకపోలేదు. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారం మీ సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలకు మీ ఆహారంలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మీకు గర్భం దాల్చడానికి మరింత అవకాశం ఉంటుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలలో ఇవి ఉన్నాయి: ఆకుకూరలు: ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి అండోత్సర్గం మరియు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆకుకూరలలో పాలకూర, బ్రకోలి, కాలే, మెంతులు మీ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తాయి. పుచ్చకాయలు మీ మూడ్‌ను పెంపోందిస్తాయి. పండ్లు: పండ్లు ఫోలిక్ యాసిడ్, విటమిన్ అ మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి గర్భస్రావం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పండ్లలో నారింజ, యాపిల్, బెర్రీలు మరియు దానిమ్మపండు ఉన్నాయి. తృణధాన్యాలు: తృణధాన్యాలు ఫైబర్, మినరల్స్ మరియు విటమిన్లకు మంచి మూలాలు, ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. తృణధాన్యాలలో బ్రౌన్ రైస్, క్వినోవా, బార్లీ మరియు గోధుమ ఉన్నాయి. ప్రోటీన్: ప్రోటీన్ అండాలు, మాంసం, చేపలు, పప్పులు మరియు గుడ్లు వంటి ఆహారాల నుండి లభిస్తుంది. ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చేపలు, బీన్స్, గింజలు మరియు నట్స్ వంటి ఆహారాల నుండి లభిస్తాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చడం ద్వారా మీ సంతానోత్పత్తిని మెరుగుపరచడానికి మీరు చర్య తీసుకోవచ్చు. అదనంగా, ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం మరియు పొగతాగడం వంటి అలవాట్లను నివారించడం ద్వారా మీరు మీ సంతానోత్పత్తిని మెరుగుపరచవచ్చు.



# ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి, ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్‌లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్‌లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హ్వాక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది. యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి. పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్ఫీస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.








# థగ్ లైఫ్ ఫలితం..నాన్నను దెబ్బతీయదు

## నటి శృతి హాసన్ కామెంట్స్



అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర  పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

## భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. -టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు-.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది.





# థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ




రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.



## ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు...



కాకినాడ(విజయసారథి):ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ,ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ జి. అరుణాచలం ద్వారా అక్రమ వసూలు. ఏలేశ్వరంలో కృష్ణ ఆలయం వీధి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేసిన సివిల్ కాంట్రాక్టర్ వద్ద బిల్లు మంజూరుకు 20000 లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించిన ఎసిబి అధికారులు.

## చించినాడ బ్రిడ్జి వద్ద చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం: ఆగస్టు 21:గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ చించినాడ బ్రిడ్జి వద్ద చేపట్టిన మరమ్మత్తు పనులను ఆకస్మికంగా పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంత మేరకు మరమత్తు పనులు పూర్తయినవి, ఇంకను పూర్తి చేయవలసిన పనులపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గురువారం నుండి ట్రాఫిక్ ఆంక్షలను సడలించి యధావిధిగా రవాణాకు అంగీకరించాలని తెలిపారు. ఈ సందర్భంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, తదితరులు ఉన్నారు

## ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

బుట్టాయిగూడెం ఆగస్టు 21. అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సి.ఐ.టి.యు,ఐ.ఎ.ఎఫ్.టి యు ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి నెహ్రూ బొమ్మ వరకు వర్కర్స్ అందరూ నల్ల చీరలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, కె.పుష్ప మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్.ఆర్.ఎస్ రద్దుచేయాలని, మిగిలిన 1810 మినీ పర్కర్లను క్వాలిఫికేషన్లో రిలాక్షేషన్ ఇచ్చి మెయిన్ వర్కర్లగా మార్చలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని, కోరుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని అన్నారు. ఈ సమయంలో పనిభారం పెరిగిందని,42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని,అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నామని అన్నారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన పోన్లు పనిచెయ్యటం లేదని, పోషణట్రాక్టరు, బాలసంజీవిని యాప్ లు అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయటంలేదని,ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉందని,కాని అధికారులు లబ్దిదారులు కు పోటో క్యాప్చర్, ఓటివి, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటంలేదు.నెట్ సిగ్నలేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడంవలన లబ్దిదారులందరూ ఇబ్బందులు పడుతున్నామన్నారు.అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, మినీలును మెయిన్ వర్కర్లు గామార్చుతూ జీవో ఇవ్వాలని, యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పుచేయాలని,ఎఫ్.ఆర్. ఎస్ అవుట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబుల్ ఇవ్వాలని, 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదన్నారు. గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లెన్స్ రూపొందించాలని కోరుతున్నాం వెంటనే అంగన్వాడీ యూనియన్స్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్, మండల కన్వీనర్ శేఖర్,పి. రామలక్ష్మి,ఎం. సుధ,కె. మారమ్మఎం. రామాయమ్మ,పి. పార్వతి కె. సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నార.




# శ్రీ వెంకటరమణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం


### సేవా దృక్పథంతో మరింత మంది ముందుకు రావాలి
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





తాడేపల్లిగూడెం ఆగస్టు 21 గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తాడేపల్లిగూడెం మండలం అలంపురంలోని శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాస్పిటల్ ను సందర్శించి, హాస్పిటల్ ద్వారా రోగులకు అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో వివిధ విభాగాలను, వైద్య పరికరాలను పరిశీలించి ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రోగులకు పళ్ళు పంపిణీ చేయడంతో పాటు, దివ్యాంగులు ప్రేమతో అందించిన గులాబీ పువ్వులను ఆప్యాయతతో పలకరిస్తూ తీసుకొని చిన్నారులను సంతోషపరిచారు. తొలుత జాతీయ రహదారికి ఆనుకుని ట్రస్ట్ నూతనంగా నిర్మించనున్న హాస్పిటల్ కొరకు కొనుగోలు చేసిన నాలుగు ఎకరాల విస్తీర్ణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఇంత పెద్ద ఎత్తున ఉచిత హాస్పిటల్ ను నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. చికిత్సకు ఇక్కడికి వచ్చిన ప్రజలను చూస్తేనే ట్రస్ట్ సేవలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ప్రజలకు వివిధ సేవలను అందించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్టు నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు ప్రజలకు మరింత సేవలందించేందుకు చక్కటి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత హాస్పిటల్ నిర్వాహకులు కొలనువాడ పెద్ద కృష్ణంరాజు, వారి కుమారుడు కె.వి.రాజు, తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, తహసిల్దార్ టి.రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్డు క్యాష్ యువతీ యువకులకు హెవీ మోటార్ వెహికల్ నందు డ్రైవర్ శిక్షణ



భీమవరం ఆగస్టు 21 :పశ్చిమ గోదావరి జిల్లాలోని షెడ్యూల్డు కులములకు చెందిన యువతకు హెవీ మోటార్ వెహికల్ (యచ్ ఎం వి) డ్రైవర్ శిక్షణను యస్.సి కార్పోరేషన్ సౌజన్యముతో ఏ పి పి టి డి ( ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాష్ట్ర రోడ్ కార్పోరేషన్) యొక్క సారధ్యములో ఆసక్తి కలిగి అర్హులైన అభ్యర్థులకు అందించుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ప్రతి అభ్యర్థికి శిక్షణకు అయ్యే ఖర్చు రూ.20,000లను యస్.సి కార్పోరేషన్ భరించనుంది.అభ్యర్థుల ఎంపిక : జిల్లా నుండి 5 మంది పురుషులు మరియు 5 మంది మహిళలు సహా మొత్తం 10 మంది అభ్యర్థులను జిల్లా కలెక్టరు ఆధ్వర్యములోని కమిటీ వారి అర్హతల మేరకు ఎంపిక చేస్తుంది.అర్హతలు : దరఖాస్తుదారులు లైట్ మోటార్ వెహికల్ (ఎల్ ఎం వి) లైసెన్స్ తీసుకుని కనీసం ఒక సంవత్సరం అయ్యి వుండాలి. హెవీ డ్రైవింగ్ లెర్నర్ లైసెన్స్( ఎల్ ఎల్ ఆర్) కూడా ఉండాలి.కనీస వయస్సు 20 సంవత్సరాలు. 40 సంవత్సరాలు దాటిన అభ్యర్థులు తప్పనిసరిగా మెడికల్ ఫిట్నెస్ సెర్టిఫికేట్ సమర్పించవలయును. ఎల్ ఎల్ ఆర్ మరియు హచ్ ఎం వి డ్రైవింగ్ లైసెన్స్ కోసం అయ్యే ఖర్చును అభ్యర్థులే భరించాలి.శిక్షణ వివరాలు: శిక్షణ నాన్-రెసిడెన్షియల్ మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ( ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాష్ట్ర రోడ్ కార్పోరేషన్) యొక్క డ్రైవింగ్ శిక్షణ పాఠశాలలలో జరుగుతుంది.శిక్షణ వ్యవధి 40 రోజులు. శిక్షణలో థియరిటికల్ మరియు ప్రాక్టికల్ శిక్షణ రెండూ అందించబడును.దరఖాస్తులు స్వీకరించుటకు గడువు : 21 ఆగష్టు, 2025 నుండి 27 ఆగష్టు, 2025 వరకు.శిక్షణ ప్రారంభం: సెప్టెంబర్ 5, 2025 నుండి.సాధారణ షరతులు: శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఎలాంటి స్టైఫండ్ లేదా బస్ పాస్ ఇవ్వబడదు. అభ్యర్థులు శిక్షణకు పూర్తి ఖాకీ యూనిఫాంలో హాజరు కావాలి. శిక్షణ సమయంలో కలిగే నష్టాలు లేదా ప్రమాదాలకు అభ్యర్థులే బాధ్యత వహించాలి. ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన ( పి ఎం ఎస్ బి వై ) కింద తప్పనిసరి బీమా ప్రీమియంను అభ్యర్థులు చెల్లించాలి, కాని దాని వార్షిక ప్రీమియంను మాత్రము యస్.సి కార్పోరేషన్ భరిస్తుంది.హెవీ మోటార్ వెహికల్ (హెచ్ ఎం వి) డ్రైవర్ శిక్షణను నేర్చుకొనుటకు ఆసక్తి కలిగిన షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులు పొందు నిమిత్తం 21 ఆగష్టు, 2025 నుండి 27 ఆగష్టు, 2025 వరకు భీమవరం కలెక్టరేట్ నందు వున్న సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయపు పని వేళలలో సంప్రదించి దరఖాస్తులు పొందవలసినదిగా కోరడమైనది. పూరించిన దరఖాస్తులను ది.27 ఆగష్టు, 2025 సాయంత్రం 5.00గం.లోగా యస్.సి కార్పోరేషన్, ఏలూరు కార్యాలయమునందు స్వయముగా అందజేయవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని తెలియజేయడమైనది. కార్యాలయపు సిబ్బంది పి ప్రదీప్ కుమార్ - 9640294967 వారిని పై విషయమై సందేహములున్న యెడల సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

## ఏపీ కృష్ణ బలిజ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ గా త్రిమూర్తులు ప్రమాణ స్వీకారం

### కష్టపడి పనిచేస్తే అందరికీ పార్టీలో గుర్తింపు .. త్రిమూర్తులు

భీమవరం ఆగస్టు 21 ఏపీ కృష్ణ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా గంటా త్రిమూర్తులు (భీమవరం టీడీపీ సీనియర్ నాయకులు) విజయవాడలోని గొల్లపూడి బీసీ సంక్షేమ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ అధికారి జేఎండి ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎవరైనా సరే పార్టీకి అంకితభావంతో కష్టపడి పని చేస్తే అందరికీ పార్టీలో ఎంతో గుర్తింపు ఉంటుందని, పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని త్రిమూర్తులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని, రానున్న కాలంలో ఆయన పాలన మరింత అద్భుతంగా ఉంటుందని, ప్రజలు ఎంతో ఆనందకరమైన జీవితాన్ని అనుభవిస్తారన్నారు. తనకు ఈ చైర్మన్ పదవి రావడానికి సిఫార్సు చేసిన తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ భీమవరం పట్టణ అధ్యక్షులు ముద్దుల రాము మాట్లాడుతూ సేవాతత్పరుడు పార్టీకి ఎనలేని సేవ చేసిన త్రిమూర్తులకు ఈ పదవి రావడంపై హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం త్రిమూర్తులు అధికార పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో చల్ల బోయిన గోవింద్, యలమంచిలి శ్రీను, మరపట్ల శ్యాంబాబు, కాపా అమర్ బాబు, వినాయక్, తోట వెంకటేశ్వరరావు, గొలగాని దుర్గారావు, అన్నం నాంచారయ్య, జే రాజు, జే దుర్గ, నేదునూరి గంగాధర్ తిలక్, ముద్దుల సాయి, తదితరులు పాల్గొన్నారు.



## పాలకొల్లుకు చెందిన యువ ఆస్ట్రోనాట్ జాహ్నవి డాంగేటి భవిష్యత్తుకు కేంద్రం నుంచి పూర్తి సహకారం

### కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ
### చిన్న వయసులోనే విదేశీ అనలాగ్ ఆస్ట్రోనాట్‌గా, మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన జాహ్నవి



భీమవరం ఆగస్టు 21 అమెరికాలోని ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనా సంస్థ 'టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ ( టీ స్ ఐ)' 2029లో నిర్వహించే అంతరిక్ష యాత్రకు ఆస్ట్రోనాట్ కాండిడేట్ ( . ఎ స్ సి ఎ న్) ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన యువతి జాహ్నవి డాంగేటి (23) గురువారం ఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2022లో పోలాండ్‌లోని క్రాకోవ్‌లో ఉన్న అనలాగ్ ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ సెంటర్ (ఎ ఎ టి సి)లో చిన్న వయసులోనే విదేశీ అనలాగ్ ఆస్ట్రోనాట్‌గా, మొదటి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు.జాతీయ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను కలిసిన జాహ్నవి, తన భవిష్యత్తు ప్రణాళికలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి ప్రతిభ, కృషిని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అభినందించారు. జాహ్నవి లాంటి యువత భారతదేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. జాహ్నవి డాంగేటి దేశానికి మరింత పేరు తీసుకొచ్చేందుకు అన్ని విధాలా ఆమె శిక్షణ, భవిష్యత్ అంతరిక్ష పరిశోధన కార్యక్రమాలకు అవసరమైన పూర్తి సహకారం వ్యక్తిగతంగానూ, కేంద్ర ప్రభుత్వం తరపున అందిస్తాం అని ఆమెకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాహ్నవి మాట్లాడుతూ కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఇచ్చిన హామీ తనకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని, తన లక్ష్య సాధనకు మరింత స్ఫూర్తినిస్తుందని చెప్పారు. జాహ్నవి ఎంపిక యువతకు, ముఖ్యంగా మహిళలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని, ఇది దేశంలో అంతరిక్ష పరిశోధనల పట్ల మరింత ఆసక్తిని పెంచుతుందని శ్రీనివాస వర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.



## మెకానిక్ దారుణ హత్య.. వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్

ధర్మవరం ఆగస్టు 21 పట్టణంలోని సిద్దయ్యగుట్ట వద్ద గల ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ సమీపంలో పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన పాల్యం ధనుంజయ (27 సంవత్సరాలు) బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు డిఎస్పి హేమంత్ కుమార్ తో పాటు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని హత్య చేయబడిన స్థలాన్ని వారు పరిశీలించారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ధనుంజయ మెకానిక్ వృత్తి చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవాడని వన్టౌన్ సీఐ తెలిపారు. సిమెంటు ఇటుక పిల్లతో తీవ్రంగా దాడి చేయడంతో మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ కేసును సీరియస్ గా తీసుకొని త్వరలోనే హత్య చేసిన వారిని పట్టుకుంటామని తెలిపారు. తదుపరి వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతునికి వివాహం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యుల ద్వారా మరిన్ని వివరాలను సేకరించే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. హత్య గావింపబడ్డ ధనుంజయకు ఎవరైనా శత్రువులు ఉన్నారా? పథకం ప్రకారం చేశారా? అన్న కోణంలో వన్ టౌన్ పోలీసులు విచారణలు వేగవంతం చేశారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది అని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# నమస్తే నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజడ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ కార్యక్రమం

తిరుపతి(విజయసారథి): గూడూరు మునిసిపాలిటీ పాడిమండల్ ప్రాంగణం లో కేంద్రం ప్రభుత్వం అమలు పరుస్తున్న"నమస్తే నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజడ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కి 200 మంది పరిశుద్ధ కార్మికులు హాజరు కాగా,కార్యక్రమం లో మునిసిపాల్ సిబ్బంది శానిటర్ ఇన్స్పెక్టర్ మురళి, దీనరాజ్,టీపీవో ప్రకాష్ అధ్యక్షతన నమస్తే అవగాహన కార్యక్రమం ని వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో మునిసిపాల్ పరిధిలో చెత్త వేరుకొనే వారికి డంపింగ్ యార్డ్ లో పని చేసేవారికి శానిటరీ వర్కర్స్ కి చిక్కు వెంట్రుకలు సేకరించేవారికి నమస్తే పథకం పై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ, స్టేట్ సిటీ ఆర్డనేటర్ మారుతి ప్రసాద్ నమస్తే పథకం లో పొందే ఉచిత పథకాలు గురించి వివరించారు ఈ పథకం లో ప్రతి ఒక్కరు తమ పేర్లును నమోదు చేసుకొని కేంద్రం ప్రభుత్వం ద్వారా నమస్తే పోగ్రామ్ లో వచ్చే ఆరోగ్య భీమా (ఆయుష్మాన్ భారత్) పథకం 5లక్షలు మరియు పిల్లలు కు స్కాలషిప్, పొదుపు గ్రూప్ లకు బ్యాంకు రుణాలు, పీఎంఎస్ యువై పథకం ద్వారా వాహన సదుపాయలు వీటియందు సబ్సిడీ లు గురించి తెలియజేసారు వీటి తో పాటు పీపీఈ కిట్స్ ఈ శ్రమ కార్డు ద్వారా 60 సంవత్సరం పైబడిన వారికీ పెంక్షన్ వివరాలు తెలియజేసారు. నమస్తే పథకం గురించి టీపీఓ మాట్లాడుతూ నమస్తే పథకం లో నమోదు కు వెస్ట్ పికర్స్ అందరు విధిగా ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు ఏదో ఒక్క మొబైల్ నెంబర్ లింక్ కలిగి ఉండలి అని మరియు ఏదో బ్యాంకు అకౌంట్ కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులు అని చెప్పడం జరిగింది. శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడు తు నమస్తే పథకం ని పరిశుద్ధ కార్మికులు అందరూ తమ పేర్లు నమోదు చేసుకొని తమ చుట్టూ ప్రక్కల పరిశుద్ధి కార్మికులు తెలియజేసి వారిని విధిగా నమోదు చేయించాలి అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ దీన రాజు మాట్లాడుతూ ఈ పథకం లో మొబైల్ లింక్ లో సమస్య లు ఉన్నా బ్యాంకు అకౌంట్ లేక పోయిన ఏదియినా సమస్య లు ఉన్నా తమ దృష్టి కి తీసుకొస్తే పరిష్కరిస్తాము అని తెలియజేస్తూ ఈ పథకం ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు ఈ కార్యక్రమం లో గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు, గూడూరు మునిసిపల్టినమస్తే సిటి ఆర్డినేటర్స్ మరియు సర్వయర్ లు కందుకూరు గోపాలచారి, దువ్వూరు రంగయ్య, బి కిరణ్, వి వెంకటేష్ లు పాల్గొని జయప్రదం చేశారు.



# నంద్యాల ఉల్లాస్... అక్షరాంధ్ర లో అందరూ భాగస్వాములవ్వాలి

## జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారెడ్డి

నంద్యాల(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఉల్లాస్... అక్షరాంధ్ర" కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా నిర్వహించడంలో జిల్లా మరియు మండల స్థాయి అధికారులందరూ భాగస్వాములు అవ్వాలన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణంలోని పిజిఆర్ఎస్ హాలులో "ఉల్లాస్... అక్షరాంధ్ర" కార్యక్రమం పై జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ... రాష్ట్రవ్యాప్తంగా గతంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్ట్ సర్వే ద్వారా నంద్యాల జిల్లాలో మొత్తం 3,02,050 మంది వయోజన నిరక్షరాసులు గుర్తించబడ్డారని తెలిపారు. వారిలో మొదటి విడతలో 1,00,686 మందిని ఈ సంవత్సరంలో అక్షరాసులుగా మార్చేందుకు సంబంధిత శాఖల సహకారంతో యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే మూడేళ్లలో మొత్తం నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చి, నంద్యాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలోని 28 మండలాల్లో డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా 26,785 మందికి అక్షరాస్యత కల్పించామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడత కార్యక్రమంలో డి ఆర్ డి ఎ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా 100686 మంది శిక్షణ మరియు బోధన ఇచ్చేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఒక్కో వాలంటీర్ టీచర్‌కు 10 మంది లెర్నర్ల కేటాయింపు ఆగస్టు నుండి 2026 ఫిబ్రవరి 20 వరకు 100 గంటల తరగతులు రెండు ప్రాథమిక పుస్తకాలు, ఐదు మోడల్ పేపర్లు ఫైనాన్షియల్, డిజిటల్, ఫంక్షనల్, లీగల్ లిటరసీపై శిక్షణ ఇస్తారని చెప్పారు.శిక్షణ పొందిన వారికి 2026 మార్చిలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ న్యూ ఢిల్లీ వారిచే ధ్రువ పత్రములు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పనిచేసిన స్వచ్ఛంద ఉపాధ్యాయులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు మరియు పర్యవేక్షకులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి ఉల్లాస్ కార్యక్రమము




యొక్క ఉద్దేశాలు లక్ష్యాలు అనుసరించవలసి పద్ధతులు వయోజన నిరక్షరాస్యులను వయోజన విద్యా కేంద్రాల వైపు ఆకర్షించే పద్ధతులు గురించి వివరించడం జరిగినది×ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డ్వామా పథక సంచాలకులు సూర్యనారాయణ, డి ఎల్ డి ఓ శివారెడ్డి, వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి బీవీ భాస్కర్ రెడ్డి, వయోజన విద్యాశాఖ సిబ్బంది, 28 మండలాల ఎంపీడీవోలు ఎంఈఓలు, డిఆర్డిఏ ఏపీఎంలు, డ్వామా ఏపీవోలు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక

## ప్రతీ రైతుని ఆదుకుంటాం

## వంశధార నదీ ప్రవాహాల పరిశీలనలో

## ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం రూరల్ (విజయసారథి):రైతే దేశానికి వెన్నుముకని, ప్రతీ రైతుని ఆదుకుంటామని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్, గార మండల నదీ ప్రవాహాలను గురువారం ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టారు. పరిశీలనను వీక్షించిన అనంతరం శాసనసభ్యులు గొండు. శంకర్ మాట్లాడుతూ గడిచిన రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటపొలాలు అతలాకుతలం అయ్యావని, నష్టపోయిన ప్రతీ రైతుకు, నష్ట పరిహారం అందేవిధంగా చూస్తానని హామీనిచ్చారు. ప్రభావిత పరిసర ప్రాంతాలను సందర్శించానని, వంశధార, నాగావళి జలాల గట్టులు, ఆక్రమణకు గురైన పరిసరాలను పునరుద్ధరిస్తామని, వంశధార ప్రాజెక్ట్ ఛైర్పర్సన్, నీటిపారుదల శాఖాధికారులకు, రూరల్ తహసీల్ధారునకు విషయాన్ని అందించామని, వారు కూడా వెంటనే స్పందించి డీఈ, ఈఈ, ఇక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. భారీ వర్షాలకు రైతులు కష్టపడుతున్న తీరు వర్ణించలేమని, రానున్న రోజులలో ఇటువంటి విగాధలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. రైతు లేనిదే ప్రపంచం లేదని, ఈ రోజు మనం కడుపునిండా తింటున్నామంటే అది రైతు కష్టమేనని బాగోద్వేగంతో తెలిపారు. ఈ సుడిగాలి పర్యటనలో వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర, రూరల్ అధికారులు, మండల, గ్రామస్థాయి నీటిపారుదల అధికారులు, రైతన్నలు, స్థానికులు, టీడీపీ నగర, మండల అధ్యక్ష బృందం తదితరులు పాల్గొన్నారు.

# కొణిదెల గ్రామంలో..రోడ్లు మరమ్మతులు చేపట్టాలి..

నందికొట్కూరు ఆగస్టు 21:-నందికొట్కూరు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల గ్రామాన్ని దత్తత గ్రామాన్ని తీసుకోవడం జరిగింది,గ్రామంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని పట్టించుకుని పాలకులు లేక గ్రామ ప్రజలు చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నాయకులు వి.పక్కిరి సాహెబ్,టి.గోపాలకృష్ణ,కే. వెంకటేశ్వర్లు,సి.నాగన్న ఆరోపించారు.గురువారం మండలంలోని కొణిదెల గ్రామంలో స్థానిక బస్టాండ్ నుండి ప్రధాన రహదారి రోడ్డు గుంతలు పడి నిలిచిన వర్షపు నీటిలో వరి నాటు వేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వి.పక్కిరి సాహెబ్,టి.గోపాలకృష్ణ,కే. వెంకటేశ్వర్లు,సి.నాగన్న మాట్లాడుతూ,ప్రధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన కొణిదెల లో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో గుంతలమయంగా మారి రోడ్డుపై వర్షపు నీరు ఉండడంతో వాటిలో ప్రజలు కిందపడి గాయాల పాలుతున్నారు.వర్షపు నీటిలో దోమలు ఉండడంతో రాత్రి సమయంలో నిద్ర పట్టడం లేదన్నారు.ఈ దోమల వల్ల విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు,ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామానికి అభివృద్ధి కోసం 50 లక్షలు మంజూరు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు, కావున తక్షణమే గుంతలు పడిన రోడ్డును మరుమతులు చేయాలని,అలాగే సంతకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని సంతలో బురద మయం కాకుండా సిమెంట్ బెడ్లు వెయ్యాలన్నారు,తక్షణమే రోడ్డుపై నిలిచిన నీరును తొలగించి రోడ్డు వేయాలని అన్నారు,50 లక్షలు దేనికి ఖర్చు పెడుతున్నారు ప్రజలకు తెలియజేయాలన్నారు, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనివారు హెచ్చరించారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మన్న,నాగేంద్ర,గ్రామ ప్రజలు వెంకటేశ్వర్లు,బండి శేషన్న, మదిలేటి,హనుమంతు, మౌలాలి,మదిలేటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి :- సిపిఐ

నందికొట్కూరు ఆగస్టు 21:- భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28వ మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఈ నెల 23 నుంచి 25 వరకు జరుగుతున్న నేపథ్యంలో మహాసభల విజయవంతం కోరుతూ నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల,మిడుతూరు నందికొట్కూరు పట్టణ ప్రాంతాలలో ప్రచార జీపుజాత కార్యక్రమం నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి,పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, పగిడ్యాల మండల కార్యదర్శి మజీద్ సిపిఐ సీనియర్ నాయకులు సుంకన్న వెంకటేశ్వర్లు అబ్దుల్ రహ్మాన్, దివాకర్,రఫీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగడుతూ విద్యా,వైద్యం,పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో 26 జిల్లాల సమగ్రా భివృద్ధి,ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్, రోజువారి కూలీ (అసంఘటిత) కార్మికుల సమస్యలపై విద్యార్థి,యువజన మహిళ,దళిత,మైనార్టీ సమస్యలపై పోరాటం, సమగ్రాభివృద్ధి,సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఆగస్టు 23న ఒంగోలు నగరంలో జరిగే రాష్ట్ర సిపిఐ 28వ మహాసభల ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు.




# చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి


## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు

కర్నూలు ప్రతినిధి. ఆగష్టు. 21 ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం చిగలి గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న ఐదు మంది విద్యార్థులు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మరణించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు తెలియజేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో సుధాకర బాబు గారు మాట్లాడుతూ చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నామని చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల కడుపు కోత తీర్చలేనిదని, తల్లిదండ్రులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నామని ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారని అంతటితోనే ఆగకుండా ఆ కుటుంబాలు నిరుపేద కుటుంబాలని కులమతాలకు అతీతంగా విద్యార్థుల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం, రెండు ఎకరాల భూమి, వారి కుటుంబంలో ఒకరికి చొప్పున ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కోరుచున్నామని మానవతా దృక్పథంతో చేయవలసిన పని అని వారికి ఎంత ఇచ్చినా తక్కువే అని సుధాకర్ బాబు తెలియ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని వెంటనే కలెక్టర్ గారిని ఆదేశించి ఆర్థిక సహాయం మరియు రెండు ఎకరాల భూమి ఇంటిలో ఒకరికి ఉద్యోగాలు ఇప్పించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుచున్నామని సుధాకర్ బాబు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ మొదలగువారు పాల్గొన్నారు.




# అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

నందికొట్కూరు ఆగస్టు 21:-కూటమి ప్రభుత్వం తక్కువ ధరకు పేదవాడి కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్కీమ్ అన్న క్యాంటీన్.మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ నందికొట్కూరులో అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నందికొట్కూరులో జై కిసాన్ పార్క్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను కమిషనర్ పరిశీలించారు.అన్న క్యాంటీన్ లో గురువారం మధ్యాహ్నం భోజనం చేశారు.ఆహార నాణ్యతను స్వయంగా తిని తెచ్చుకున్నారు మున్సిపల్ కమిషనర్.తనిఖీ తర్వాత సంతృప్తి వ్యక్తం చేసిన మున్సిపల్ కమిషనర్అన్న క్యాంటీన్లో ఆహారం చాలా బాగుందని మున్సిపల్ కమిషనర్ మెచ్చుకున్నారు. అన్న క్యాంటీన్ రిజిస్టర్ తనకి చేసి వివరాలు తెలుసుకున్నారు.క్యాంటీన్ సిబ్బందికి జీతాలు సకాలంలో అందుతున్నాయా లేదా, వారికి ఏమైనా సమస్యలు అని అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ కు అల్పాహారం కోసం వచ్చిన వారితో మాట్లాడి..ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ లో పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.అన్నా క్యాంటీన్ పథకం చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11 సెప్టెంబర్ 2018న ప్రారంభించిన సబ్సిడీ ఆహార సేవా కార్యక్రమం అన్న క్యాంటీన్.1983లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కిలోకు రూ.2 చొప్పున సబ్సిడీ బియ్యాన్ని ప్రవేశపెట్టారు. దాంతో ఆయన తీసుకున్న కార్యక్రమానికి కొనసాగింపుగా..చంద్రబాబు ప్రభుత్వం అన్న క్యాంటీన్ స్కీమ్ మొదలు పెట్టింది.?5 సబ్సిడీ రేటుతో భోజనం అందిస్తున్నారు. దాతల సహకారంతో ఏపీ ప్రభుత్వం అల్పాహారం, భోజనం రూ.5కు అందిస్తుంది. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అన్న క్యాంటీన్లను బంద్ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, బిజెపి జనసేనల కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక స్కీమ్ మళ్లీ అందుబాటులోకి తెచ్చారు.ఆగస్టు 15, 2024న అన్నా క్యాంటీన్లను పునరుద్ధించారు.



# వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి.

నందికొట్కూరు ఆగస్టు 21:-ప్రభుత్వం తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎం.నాగన్న అన్నారు.అల్లూరు గ్రామంలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్యకు వినతి పత్రం అందజేశారు.ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో అధ్యక్షులు వి.చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు డి.షేక్షావలి,కోశాధికారి ఎస్. శేషమ్మ,ప్రధాన కార్యదర్శి కే. సరస్వతి,ప్రేమిలమ్మ, వెంకటేశ్వరమ్మ,షరీఫ్ తదిరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com